పత్రికాప్రకటన కాకినాడ, మార్చి 23, 2018.

ఈ నెల 24వ తేదీ ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవము సందర్భంగా కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి లోని జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి కార్యాలయం నుండి బాలాజీ చెరువు వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి డా. ఎన్. ప్రసన్న కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా క్షయ వ్యాధి నివారణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో డా.ప్రసన్న కుమార్ మాట్లాడుతూ రాబర్టు కాక్స్ అనే శాస్త్రవేత్త మార్చి 24వ తేదీన క్షయ వ్యాధి కారక క్రిమి మైక్రో బ్యాక్టీరియం ట్యూబర్కిలోసిస్‌ను కనుగొనిన దినాన్ని ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించిందని తెలిపారు. అందువలన మార్చి, 24వ తేదీ ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా ప్రపంచ వ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని పాటిస్తున్నారని ఈ సంవత్సరం Wanted Leaders For A TB – Free World అనే సందేశం వ్యాప్తి చేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ సంవత్సరం పిలుపునిచ్చిందని తెలిపారు. క్యయ వ్యాధి ఒక అంటు వ్యాధి అని, క్షయవ్యాధి వలన తీవ్రమైన ప్రజారోగ్య సమస్యలు ఏర్పడతాయని, క్షయవ్యాధి సోకిన రోగి తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు తుంపర్లద్వారా గాలి ప్రవేశించి మరోక ఆరోగ్యకరమైన మనిషికి వ్యాధి సంక్రమిస్తుందన్నారు. క్షయ వ్యాధి నివారణకు ప్రపంచంలో 2035 నాటికి పూర్తిగా అంతమొందించాలనే లక్ష్యంకాగా, ప్రధానమంత్రి నరేంద్రమోది 2025వ సంవత్సరం నాటికి భారత దేశంలో క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాలో 23 టి.బి. ట్రీట్‌మెంట్ యూనిట్ల ద్వారా 63 అధీకృత మైక్రోస్కోపీ సెంటర్లు, కాకినాడ ఆర్‌యంసిలో ఒక డాట్స్‌ప్లస్ సెంటర్ నిర్వహిస్తున్నట్లు అలాగే జిల్లాలో కాకినాడ, రాజమహేంద్రవరం, అమలాపురం, రంపచోడవరంలలో సి.బి.నాట్ మిషన్లు ద్వారా క్షయ వ్యాధి పరీక్షలు నిర్వహించి, వ్యాధిగ్రస్తులకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. సి.బి.నాట్ మిషన్ల ద్వారా రెండు వారాలకు పైబడి దగ్గుఉన్న వారిని పరీక్షించి రెండుగంటలలోగా అతనికి క్షయ వ్యాధిని నిర్ధారించడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధి రోగులుగా గుర్తించిన వారికి ఆరు నెలల పాటు వైద్యం అందించి, వారికి మందులు సరఫరా చేయడం జరుగుతుందని తెలిపారు . ఈ ఆరు నెలల కాలంలో వ్యాధిగ్రస్తులకు ప్రొటీన్‌లు కలిగిన ఆహారం తీసుకోవడానికి నెలకు 500 రూపాయలు చెల్లించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ఉదయం 9.30 గంటలకు కాకినాడ ప్రభుత్వాసుపత్రి వద్ద గల జిల్లా క్షయ నివారణాధికారి కార్యాలయం నుండి నిర్వహించే భారీ ఎత్తు ర్యాలీని జిల్లా కలక్టర్ ప్రారంభిస్తారని, ఈ కార్యక్రమంలో అధికారులు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, విద్యార్థినీవిద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై ర్యాలీలో పాల్గొనాలని డా.ప్రసన్న కుమార్ కోరారు.

( సమాచార శాఖ చే జారీ )